www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 02 | జూలై | 2025 పేజీలు : 8

# పెరుగుతున్న అమానవీయ ఘటనలు

**-రక్త సంబంధాలకు తిలోదకాలు -ఆర్థిక సంబంధాలకే ప్రాధాన్యత**



ఇది వరకు తల్లిదండ్రులను చూడడం లేదనో లేక భార్యా పిల్లలను వదిలేశాడనో తెలిస్తే ముక్కున వేలేసుకునే వారు. పెద్ద చర్చ జరిగేది. ఇప్పుడు ఇటువంటి అమానవీయ ఘటనలు పెరిగిపోతున్నాయి. రక్త సంబంధాల కంటే ఆర్థిక సంబంధాలే ప్రధానమవుతున్నాయి. కని పెంచిన తల్లిదండ్రులను కనీసం చూసేందుకు సైతం కొందరికి మనస్కరించడం లేదు. ఏం ఆస్తి పంచిచ్చారు, ఏం సంపాదించారు అంటూ ప్రశ్నిస్తున్నారు. ఆపద సమయంలో సైతం రాకపోగా ఆస్తి కోసం హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. జులాయిగా తిరుగుతున్న యువకులు తాగుడుకు బానిసలై తాగుడుకు డబ్బులు ఇవ్వలేదని కన్న తల్లిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మానవత్వం మనుషుల్లో చచ్చిపోతుందా అన్న భావన రోజు రోజుకు బలపడుతుంది. అప్పు అడిగితే అది మద్యానికి ఇవ్వ లేదని పూరి గుడిసెకు నిప్పటించాడు ఓ ప్రబుద్ధుడు. కొందరి సంతానమైతే కడపటి చూపులను తిరస్కరిస్తున్నారు. సంపాదించిన ఆస్తి పాస్తులు ఉంటే తప్ప అంతిమ సంస్కారాలకు నోచుకోని దయనీయ స్థితి. భార్యాభర్తల సంబంధాలు రోజు రోజుకు బలహీనపడుతున్నాయి. పిల్లలు పెద్దవాళ్లయిన తర్వాత కూడా సహనం కోల్పోయి విడిపోవడం సహజమైంది. చాలా సందర్భాల్లో భార్యా భర్తలు విడిపోవడానికి ఆలోచించదగిన కారణాలు ఉండడం లేదు. చిన్న కారణాలతోనే కుటుంబాలు ఛిద్రమైపోతుండడంతో పిల్లల పరిస్థితి దయనీయంగా మారుతుంది. ఆర్థిక సంబంధాల కారణంగా విడిపోవడం కూడా చర్చనీయాంశమవుతుంది. ఇదే సందర్భంలో ఆలోచనలో వచ్చిన మార్పులు ఒంటరి జీవితానికి పురిగొల్పుతున్నాయి. స్వేచ్ఛగా ఇష్టానుసారంగా జీవించాలన్న తపన పలు అనార్థాలకు దారితీస్తుంది. ఈ క్రమంలోనే పలు అనార్థాలు చోటు చేసుకుంటున్నాయి.

### క్షణికావేశంలో ఆత్మహత్యలు...


క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య పెరుగుతుంది. చిన్న చిన్న సమస్యలకు పరిష్కారం చూసుకోలేక ఆత్మనున్యత భావనలోకి వెళ్లిపోతున్నారు. ఆత్మహత్య తప్ప మరో మార్గం లేదని తనువు చలిస్తున్నారు. సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్ని కోల్పోతున్నారు. అవగాహన లేని వ్యాపారాలు కుటుంబాన్ని ఆర్థికంగా చిదిమేస్తున్నాయి. ఇక యువత రక రకాల మత్తుల్లో పడి చిత్తవుతున్నారు. ఆన్‌లైన్ ఆటలు, గంజాయి, మద్యం, పేకాట తదితర వ్యసనాలకు బానిసలై విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. మూడు పదుల వయస్సులోనే పాలిపోయి వృద్ధులుగా మారిపోతున్నారు. విడిపోతున్న కుటుంబాలైన, ఛిద్రమవుతున్న సంబంధ బాంధావ్యాలైన, మత్తుకు బానిసలు కావడం ఇలా ఏదైనా ప్రజల ఆలోచనల్లో వచ్చిన మార్పులు కారణం. సమాజంలో వచ్చిన మార్పులు కారణమవుతున్నాయి. మానవీయ కోణంలో ఆలోచనలు తిరిగి మొలకెత్తాలి. లేదంటే అమానవీయ ఘటనలు మరింత పెరుగుతాయి. మానవ సంబంధాలన్ని ఆర్థిక సంబంధాలతో ముడి పెట్టని రోజుల కోసం ఎదురు చూద్దాం.

-ప్రజాపక్షం/ఖమ్మం

# భారీ వర్షం

**నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు**







**ప్రజాపక్షం/ఏన్కూరు :** మండలంలో సోమవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో అక్కడక్కడ విద్యుత్ స్తంభాలతో పాటు చెట్లు నేల కొరిగాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ప్రధాన సెంటర్‌లో చెట్టు కూలి రోడ్డుపై పడింది. గురుకుల పాఠశాలలో చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యార్థులు భయాందోళన గురయ్యారు. ఈదురు గాలతో కురిసిన భారీ వర్షానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విద్యుత్ శాఖ ఏఈ ఉమా కాంత్ ఆధ్వర్యంలో అర్ధరాత్రిలో తాత్కాలిక విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టారు. రాత్రి కురిసిన వర్షం పత్తి పంటకు ప్రాణం పోసినట్లు అయ్యింది. దీంతో రైతన్నలు ఎరువులు, పాట్లు చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. రాత్రి కురిసిన వర్షానికి అన్నదాతలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. వరదలకు రోడ్లన్నీ జలమయమై వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

# పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే..




**-సిపిఐ టూటౌన్ మహాసభలో బాగం**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు సాగించి పేదల పక్షపాతిగా సిపిఐ నిలిచిందని ఆయన తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలోని బైపాస్‌రోడ్డులో గల గిరిప్రసాద్ భవన్‌లో సిపిఐ టూటౌన్ మహాసభ ఎస్‌కె సైదా, బోడా వీరన్న అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. ఖమ్మం నగరంలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐదే అన్నారు. నగర జనాభా పెరుగుతున్న క్రమంలో దానికి అనుగుణంగా వసతుల కల్పన జరగాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయాలని కోరారు. డివిజన్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై భారాలు మోపుతూ సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజలకు అవసరమైన వసతుల కల్పనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక, కర్షక, పేద, సామాన్య ప్రజల హక్కులను కాలరాస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన

మిగతా 2లో..

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి



**-విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**
**-సాధారణ ప్రసవాలు పెంచాలి**
**-మంచుకొండలో పాఠశాల, పిహెచ్‌సిని తనిఖీ చేసిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మంగళవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం

మిగతా 2లో..

## ఆరోగ్యంగా ఉంటేనే

# వంద సమస్యలైనా పరిష్కారం

**-ప్రజల ఆరోగ్యమే వైద్యుల లక్ష్యం**
**-వైద్య రంగంలో ఖమ్మంను ప్రథమ స్థానంలో నిలపాలి**
**-కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**






**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఆరోగ్యంగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించుకోవచ్చునని, అనారోగ్యంతో ఉంటే అది పెద్ద సమస్యగా తయారవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రమైన వైద్య వృత్తి చేస్తూ నేడు మనం వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. చిన్న తనం నుంచి చాలా మంది పిల్లలకు డాక్టర్ కావాలని ఆశ ఉంటుందన్నారు. ఆరోగ్యంగా లేకుండా ఎన్ని ఆస్తులు ఉన్నా వృథా అన్నారు. అటువంటి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశంతో వైద్యులు తీవ్రమైన ఒత్తిడిలో సైతం చిత్తశుద్ధితో పని చేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రమాదం లేదా అనారోగ్యం సంభవించిన సమయాల్లో ఆ దేవుని రూపంలో వైద్యుడు మనకు నయం చేసి పునర్జన్మ అందిస్తారని తెలిపారు. రోగుల పట్ల మరింత మానవతా ధృక్పథంతో వైద్య సేవలను అందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం నుంచి వైద్యులకు అవసరమైన మద్దతు ను అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ సంయుక్తంగా పని చేసి ఖమ్మం జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నారు. అనంతరం వైద్యులతో కలిసి కేక్ కట్ చేసి సీనియర్ వైద్యులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. డిఎం అండ్‌హెచ్‌వో కళావతి బాయి మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బిదాన్ చందర్‌రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసినప్పటికీ 24 గంటలు రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని తపించే వారని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మనమంతా పనిచేయాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని కలెక్టర్ సారథ్యంలో ఖమ్మం జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు కూడా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కరోనా, వరదల సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని వైద్యులు కలిసి అద్భుతంగా పనిచేశారన్నారు. వ్యాధిని నయం చేయడం కంటే వ్యాధి రాకుండా నివారించడం చాలా ఉత్తమమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, వైద్యులు కృపా ఉషశ్రీ, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నారాయణరావు, సెక్రటరీ జగదీష్, వైద్యులు బి. శ్రీనివాసరావు, చందు నాయక్, వెంకటరమణ, బెజవాడ సైదులు, బిందు, శ్రీరామారావు, మోతియా, రచ్చా శ్రావణ్ కుమార్, రమేష్, రత్న మనోహర్, పలువురు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రభుత్వ ఆదేశానుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధవహించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించాలని ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులు ప్రతి రోజు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. శిశువుల ఎదుగుదల, మానిటరింగ్ నిరంతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు 100 శాతం టీకాలు వేయించాలన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్య సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు కరుణకుమారి, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త సమ్మె



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని ఎంవి,పాలెం పిహెచ్‌సీ వైద్యునికి ఆశ వర్కర్లు సమ్మె నోటీసును సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయకార్యదర్శి పెరుమాళ్లపల్లి మోహన్‌రావు మాట్లాడారు...జులై 9న దేశవ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను కార్మికులకు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు జ్యోతి, సుభద్ర, భాగ్యమ్మ, నాగమణి, పుష్ప, నీలిమ, సుజాత, తిరపమ్మ, శ్రీవిద్య, ఉమాశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టు సాగునీరు విడుదల షెడ్యూల్ ప్రకటించాలి



**ప్రజాపక్షం/వైరా:** వైరా రిజర్వాయర్ ఆయకట్టు సాగునీరు విడుదల షెడ్యూల్ ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మంగళవారం ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ నాగార్జున సాగర్ కృష్ణా నది వైరా రిజర్వాయర్ పరివాహక ప్రాంతాల్లో ఆశాజనకంగా వర్షాలు కురుస్తున్నాయని, శ్రీశైలం ఐదు రోజుల్లో నిండే అవకాశం ఉందని జలమండలి ప్రకటించిన నేపథ్యంలో మరోవైపు వైరా రిజర్వాయర్‌లో 16 అడుగుల నీటిమట్టం ఉందని తక్షణమే వారి నారుమళ్లకు నీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, పెద్దబీరవెల్లి సొసైటీ చైర్మన్ చింతలచెర్వు కోటేశ్వరరావు, వైరా మండల అధ్యక్షులు మేడా శరబంది, పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, కిలారు సురేష్, గాలి అరుణ, చింతనిప్పు చంద్రరావు, పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, హరి వెంకటేశ్వరరావు, పల్లెబోయిన కృష్ణ, బెజవాడ వీరభద్రం, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి పురుషోత్తం, వెంపటి రాజా, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే..

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు సాగించాలన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభలో డిసెంబర్‌లో జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే ఎజెండాగా పోరాటాలు సాగించాలన్నారు. ఈనెల ఆరున జరిగే ఖమ్మం నగర మహాసభను జయప్రదం చేయాలని అదేవిధంగా మధిరలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో ప్రజా సమస్యలే ఎజెండాగా కార్యాచరణ రూపొందించి వాటి పరిష్కారానికి పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె జానిమియా, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, అజ్మీర రామ్మూర్తి, తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/పినపాకః** మండల కేంద్రంలోని ఏడూళ్ళ బయ్యారం విత్తనాల, ఎరువుల దుకాణాలను పోలీస్‌లు తనిఖీ చేశారు. రైతులు సాగు పనులు ముమ్మరం చేస్తున్న నేపథ్యంలో ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు నకిలీ విత్తనాలను నివారించేందుకు గాను ఫెర్టిలైజర్ షాపులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా షాప్ లైసెన్సులు, షాపులో నిర్వహించే స్టాక్ రిజిస్టర్, ఇతర రికార్డులను, విత్తనాల ప్యాకెట్లను, ఎరువులకు సంబంధించి రిజిస్టర్లను, పెస్టిసైడ్స్ వివరాలను, గోడౌన్ లైసెన్సులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సీఐ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల ప్రిన్సిపాల్, కేజిబివి ఎస్ఓకు సన్మానం



**ప్రజాపక్షం/ బోనకల్ :** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించిన మహాత్మాజ్యోతిరావుపూలే గురుకుల ప్రిన్సిపాల్ లింగం జ్యోతిర్మయి, కేజిబివి ఎస్ఓ ఇస్లావత్ సక్కుబాయిలను టిఎస్ యూటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించటంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సదాబాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, ఉపాధ్యక్షులు పి.గోపాలరావు, మండల కార్యదర్శి పి.నర్సింహారావు, ఎం.లవకుశ, రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పారావు, ఎం.పరమేశ్వర్, సతీష్‌రెడ్డి, నాగేశ్వరరావు, రమాదేవి, కేజిబివి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నయాబ్ తహసీల్దార్‌కు ఘనంగా వీడ్కోలు



**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని నయాబ్ తహసీల్దార్ వీరభద్రనాయక్ మంగళవారం కలెక్టరేట్‌కు బదీలా అయ్యారు. దీంతో మంగళవారం కార్యాలయ సిబ్బంది వీరభద్రనాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ తన సహచరుడు వీరభద్రనాయక్ ఎక్కడ పనిచేసిన ప్రజాసేవలో ముందుండేవాడన్నారు. కార్యాలయానికి వచ్చే సామాన్యుల సమస్యలు తక్షణమే పరిష్కరించి మంచిపేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వీరభద్రనాయక్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతన తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి , గిర్దావర్‌లు సోయం రఘు, జయకృష్ణ, జూనియర్ అసిస్టెంట్లు స్వరూప, నాగేశ్వరరావు, రామారావు నాగలక్ష్మి, రికార్డు అసిస్టెంట్లు రవి, జానీ, చైన్‌మెన్ పాషా, ఆపరేటర్లు షారూఖ్, రామా నాయక్, అటెండర్లు జానీ, నాగేశ్వరరావు, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకు ఉద్యమాలు నిర్వహిస్తాం



**ప్రజాపక్షం/కామేపల్లి:** లంబాడీల సమస్యల సాధన కోసం నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం తక్షణమే లంబాడీ భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బోడ మంగ్యాజీ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొత్త లింగాల గ్రామంలో ఎల్‌హెచ్‌పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం జెండాను మంగ్యాజీ నాయక్ ఎగరవేశారు. ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గోవింద్రాల హైస్కూల్, గోవింద్రాల, మంగలి తండా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల అధ్యక్షులు భూక్యా రమేష్ నాయక్, మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్‌సింగ్, ఎల్‌హెచ్‌పిఎస్ డివిజన్ మండల నాయకలు బాదావత్ శ్రీనునాయక్, లాకావత్ రామాదాసు నాయక్, హట్కర్ రాంబాబు, భూక్య రమేష్, లాకావత్ కిషన్, టి బాలాజీ, ఏ రాము, రవిచంద్ర చౌహాన్, బాదావత్ అనిత, శివలాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఈనెల తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్‌లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు లు మాట్లాడుతూ ఈ నెల తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సమ్మెలో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పంటల బీమా పథకం, మద్దతు ధర గ్యారెంటీ చట్టం, రైతులకు ఎరువులు, విత్తనాలు, సీతారామ ప్రాజెక్టు, నాగపూర్ అమరావతి భూ బాధితులకు న్యాయమైన పరిహారం అందించేలా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. రైతులను చైతన్యం చేసి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, ఆఫీస్ బేరర్స్ మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, రవీంద్రబాబు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బానోత్ రాంకోటి, బాగం ప్రసాద్, పుచ్చకాయల శ్రీనివాస్, దొబ్బల వెంగళరావు, భాస్కర్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

# 3న మధిరలో డిప్యూటీ సిఎం భట్టి పర్యటన







**ప్రజాపక్షం/ మధిర :** ఈ నెల 3వ తేదీన మధిర మండలంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క పర్యటించనున్నారు. మధిర మండలం వంగవీడు గ్రామం వద్ద సమారు రూ.600కోట్ల నిధులతో నిర్మించనున్న భారీ ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మంగళవారం వంగవీడు వద్ద శంకుస్థాపన స్థలాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ మూడవ జోన్ నుండి రెండో జోన్‌కు మార్చటం కోసం వంగవీడు గ్రామం వద్ద జవహార్ ఎత్తిపోతల పథకం ద్వారా మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగర్ జలాలు అందించేందుకు రూ.600కోట్లతో భారీ ఎత్తిపోతల పథకం, మూడు పంప్‌హౌజ్‌ల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ పర్యటనకు అధికసంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, రైతులు, ప్రజలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణరెడ్డి, ఇరిగేషన్‌శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సాహంతో ప్రజా పోరాటాలు

**- ఖమ్మంరూరల్, ఏదులాపురం మున్సిపాలిటీలో సిపిఐ శాఖల ఏర్పాటు**
**- విలేకరుల సమావేశంలో సిపిఐ మండల కమిటీ వెల్లడి**




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** వందేండ్ల సిపిఐ పార్టీ చరిత్రకు వన్నెతెచ్చేలా..నూతన ఒరవడితో ప్రజా పోరాటాలకు నాంది పలకబోతున్నట్లు సిపిఐ ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీ ఉమ్మడి కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ తెలిపారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో గల సిపిఐ నేత దండి రంగారావు నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల మహాసభలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. 100సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ సాధించిన హక్కులు, పోరాటాలు ఈ నాటి తరానికి తెలియజేస్తూ ఇంటింటా... వాడావాడా ప్రచారం చేయబోతున్నట్లు వివరించారు. అలాగే పదివేల కుటుంబాలకు తక్కువ కాకుండా పార్టీ నిధికి విరాళాల సేకరణ చేసే దిశగా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పార్టీ విస్తరణ కోసం ఖమ్మంరూరల్ మండలంలోని గ్రామాలు, ఏదులాపురంమున్సిపాలిటీలోని అన్ని డివిజన్లలో శాఖలు ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతాలలో ప్రజా సమస్యలను గుర్తించి, తద్వారా ప్రజా సంబంధాలను విస్తృత పరుచుకోనున్నట్లు పేర్కొన్నారు. యువ నాయకత్వానికి బాధ్యతలు అప్పగించి అన్ని ప్రజా సంఘాలను నిర్మించడంతో పాటు వాటి ద్వారా బహుముఖ కార్యక్రమాలు చేపట్టి పార్టీ ఉద్యమాన్ని బలోపేదం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మండల మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించి తీర్మానాలైన రైతులకు రూ.రెండు లక్షల మాఫీ, 2లక్షల పైబడి రైతులకు రెండు లక్ష మాఫీని వర్తింపు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలను గుర్తించి అర్హులందరికీ మంజూరు, ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలో పేదల ఇండ్లు, స్థలాల సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పరిష్కరించాలని కోరారు. అలాగే ఖమ్మం రూరల్ మండలంలోని పేద ప్రజలకు ఇండ్లు, స్థలాలు మంజూరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా మహాలక్ష్మి రూ. 2వేల500వందలు, భూమిలేని వ్యవస్యా కూలీలందరికీ సంవత్సరానికి రూ. 12వేలు , నిరుద్యోగ భృతి రూ.5వేలు వృద్ధులు, వితంతులు, వికాలాంగులు పెన్షన్లలో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి పెంపు చేసి అందజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీతో ఉన్న మైత్రి మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రయోజనాల అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రయోజనాల అనుగుణంగా కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయకార్యదర్శులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, కళింగి మోహన్‌రావు, బానోత్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కంది విత్తనాలు పంపిణీ




**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** జాతీయ ఆహార భద్రత పథకం, పప్పు ధాన్యాల పథకం క్రింద రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేశారు. మంగళవారం రఘునాథపాలెం రైతు వేదిక నందు జరిగిన కార్యక్రమంలో కంది రకం ఎల్ఆర్‌జి 52 రకం కంది విత్తనాలను రైతులకు ఖమ్మం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ ఎల్ఆర్‌జి 52 కంది రకం సాధారణ రకాల కన్న 20 రోజులు ముందుగానే పంట త్వరగా వస్తుందన్నారు. దిగుబడి ఎకరానికి ఆరు నుంచి ఎనిమిది క్వింటాళ్లు వస్తుందని చీడ పీడలను ఇతరత్రా వాటిని సమర్థవంతంగా తట్టు కుంటుందన్నారు. రైతులు ఇట్టి కంది రకాన్ని సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి, రైతు శిక్షణ వ్యవసాయ అధికారులు భాస్కర్‌రావు, శరత్, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు





**ప్రజాపక్షం/ మధిర :** డాక్టర్స్ డే సందర్భంగా మధిర పట్టణంలో వైద్య వృత్తిలో తమ విలవైన సేవలందిస్తున్న డాక్టర్లను సన్మానించారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజావైద్యశాల డాక్టర్లు వాసిరెడ్డి రామనాథం, వాసిరెడ్డి సతీష్, శ్రీదేవిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు మాట్లాడుతూ మధిరలో 1968 జూన్ 27న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నేతృత్వంలో ప్రజావైద్యశాల ప్రారంభించి నేటి వరకు నిర్విరామంగా, నిరాఘటంగా ప్రజలకు వైద్య సేవలు అందించారని కొనియాడారు. అదేవిధంగా దెందుకూరు పిహెచ్‌సి నందు డాక్టర్స్‌డే సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ బొడసాయి పృథ్వీనాయక్, డాక్టర్ చెరుకూరి దివ్య శృతిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భగవంతుడు మనిషి రూపంలో వైద్యుడ్ని పెషెంట్ వద్దకు దూతల ద్వారా పంపిస్తాడని, అందుకే ప్రాణాలు కాపాడే వైద్యుడు దైవంతో సమానం అని ఆయన అన్నారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులను డాక్టర్స్‌డే సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మధిర సేవా సమితి సభ్యులు, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు చైతన్యంతో పోరాడాలి

**వ్యవసాయకార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి**



**ప్రజాపక్షం/కొణిజర్ల :** వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం చైతన్యంతో సమరశీల పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం తుమ్మలపల్లి గ్రామంలో పిట్టల రాంబాబు, బొడ్డుపల్లి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కొణిజర్ల మండల వ్యవసాయకార్మికసంఘం మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశంలో వ్యవసాయ కార్మికులకు కొనుగోలు శక్తి పెరగాలంటే వారిచేతిలో వ్యవసాయభూములు ఉండాలని అన్నారు. భూమికోసం, భుక్తికోసం అనేక పోరాటల ద్వారా సాధించుకున్న భూములు తప్ప ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు భూపంపిణీ జరపలేదని అన్నారు. వ్యవసాయకార్మికులకు శాశ్వత రక్షణ సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం తేవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కొణిజర్లలో జులై 4వ తారీకు నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం 26వ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కంపసాటి వెంకన్న, సిపిఐ జిల్లా నాయకులు పివిరావు, గడల శ్రీనివాసరావు, ఎస్‌కె సైదులు, వెంకన్న, మల్లయ్య, బోనేపల్లి రాజనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయకార్మికసంఘం మండల అధ్యక్షుడుగా పిట్టల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా కంపసాటి వెంకన్న తోపాటు 23 మంది కమిటి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# టిబి రహిత సమాజం కోసం కృషి చేద్దాం



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర పట్టణం ఎస్సీకాలనీ హరిజనవాడ హైస్కూల్ నందు ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మంగళవారం దెందుకూరు పిహెచ్‌సి వైద్యాధికారి పృధ్వీరాజ్‌నాయక్ ఆధ్వర్యంలో టిబి వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిబి లక్షణాలు ఉన్న అనుమానిత ప్రజల నుండి తేమడ సేకరించి టీ హాబ్‌కు పంపించారు. అనంతరం టిబి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. సాధారణ వ్యాధులపై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు, హైస్కూల్ హెచ్‌ఎం విజయశ్రీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నానో యూరియాతో అధిక ప్రయోజనం



**ప్రజాపక్షం/చింతకాని :** నానో యూరియా వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ ఏడిఏ స్వర్ణ విజయచంద్ర రైతులకు సూచించారు.మండల పరిధిలోని నాగులవంచ రైతు వేదికలో నానో యూరియా వాడకం వల్ల కలుగు ప్రయోజనాలను రైతులకు వివరించారు.వరిలో విత్తనశుద్ధి చేసే విధానాన్ని రైతులకు ప్రాక్టికల్‌గా వివరించారు. కార్యక్రమంలో ఏఓ సోములపల్లి మానస, ఏఈవో కల్యాణి, కార్తీక్ పాల్గొన్నారు.

# రేగులతండాలో డ్రైనేజీ నిర్మించాలి : సిపిఎం

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** మండలంలోని కాచిరాజుగూడెం పంచాయతీపరిధిలోని రేగుల తండా గ్రామంలో అంతర్గాత రోడ్డు అధ్వానంగా తయారయ్యాయని, చిన్నపాటి వర్షానికి రోడ్డు పై బురద నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల నాయకులు పొన్నం వెంకరమణ అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రేగులతండాలో రోడ్లన్నీ బురదమయం అయ్యి దుర్వాసన వస్తున్నందని సిపిఎం బృందం ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రావు, బానోత్ భద్రు, పొన్నం మురళి, చాంద్‌పాషా, మేడబోయిన రామనాథం,ధరావత్ హుస్సేన్, గుగులోత్ శ్రీను,ధరావత్‌శంకర్,భాస్కర్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగించుకోండి



**ప్రజాపక్షం/అశ్వాపురం:** తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ, ఇంటర్మీడియట్ కేంద్రంగా మిట్టగూడెం జిల్లా పరిషత్ పాఠశాలను ఎంపిక చేశారని మండల విద్యాశాఖ అధికారి ఎంఈవో వీరస్వామి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామ పంచాయితీలలో ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని, ప్రత్యేకించి విద్యను మధ్యలో నిలుపుదల చేసిన వారు. చదువు మీద ఆసక్తి ఉన్నా పాఠశాలలకు వెళ్లలేని వారు, ప్రమోషన్ల కోసం వేచి చూసే ఉద్యోగులు ఎవరైనా దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వివరాలను 9959087110ను స్పందించాలని తెలిపారు.

## ప్రాణదాతలకు పాదాభివందనం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. మంగళవారం బూర్గంపాడు లోని ప్రముఖ వైద్యులు చెన్నం సత్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పీఎస్ఆర్ యూత్ నాయకులు వివిబి చారీ, తలకోల శిరీషారెడ్డి, దేగల ధర్మయ్య, కన్నెపల్లి శివా, పాషా, ప్రభాకర్ యాదవ్, మాడుగుల హరీష్, పెరుమాళ్ల మోతీరు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** స్థానిక ప్రభుత్వ వైద్యశాల డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. మంగళవారం ప్రభుత్వ వైద్యశాలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి కే తనూజ మాట్లాడుతూ వైద్యశాలలో సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో రోగులు విధిగా వస్తూ ఉంటారని, వారు దృష్టిలో ఉంచుకొని వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## జీతాలు ఇవ్వకపోతే కుటుంబాలను ఎలా సాకాలి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబాల్ని ఎలా పోషించాలని గ్రామ పంచాయితీ పారిశుద్ధ కార్మికులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం ఎంపిడిఓ అశోక్‌కు సమ్మె నోటీసును మండలంలోని 14 గ్రామ పంచాయితీల పారిశుద్ధ కార్మికులు అందజేశారు. ఈసందర్భంగా పంచాయితీ కార్మికులు మాట్లాడుతూ నిత్యం పంచాయితీల్లో పనులు చేసుకునే మాకు చాలిచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకుంటున్నామని, ప్రభుత్వం నెలల తరబడి జీతాలు ఇవ్వకపోతే మేము ఎలా బ్రతకాలన్నారు. అధికారులు మా సమస్యల్ని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. మా డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్మికులు సారయ్య, దేశ్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**ప్రజాపక్షం/కూసుమంచి :** చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్లలేని వారి కోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తున్నదని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వీరాస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాలు వలన పదవ తరగతి, ఇంటర్మీడియట్లో చదువు ఆపేసిన వారు మళ్లీ చదువు కొనసాగించడానికి చక్కటి అవకాశమన్నారు. జూలై 11వ తేది వరకు అడ్మిషన్ పొందవచ్చాన్నారు. పదో తరగతి చదువుకునే వారు టీసీ, బర్త్, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, ఇంటర్ చదువుకు నేవారు పదోతరగతి మార్కుల పట్టిక, కులం, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో కూసుమంచి ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని, ఉన్నత చదువులు, పదోన్నతులు, ఉద్యోగాలకు కూడా అర్హత ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు కూసుమంచి సెంటర్ కో ఆర్డీనేటర్ టి.శోభన్ బాబు 9948597174 నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. సోమవారం రాత్రి సుమారు 20 కుటుంబాలు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరారు. మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, గ్రామ అధ్యక్షుడు వంగల కృష్ణ, చెరుకూరి జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లికి చెందిన 20కుటుంబాల వారు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన మడుపల్లి వెంకటేశ్వర్లు, మడుపల్లి కృష్ణ, మడుపల్లి చిన్నబ్బాయి, వెంకట రాములు తదితరులు పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇటుకల తయారీ ముసుగులో ఇసుక దందా..!

**పట్టించుకోని అధికారులు**





**ప్రజాపక్షం/ములకలపల్లి :** మండలంలో ఇసుక దందాను కొందరు అక్రమార్కులు కొత్త కొత్త ఆలోచనలతో నూతన మార్గాలను అనుసరిస్తూ సాగిస్తున్నారు. సామాన్యుడికి అందుబాటులో లేని ఇసుక మాత్రం అక్రమార్కుల దందాకు దొరకడం విశేషంగా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అక్రమార్కులు నూతన అక్రమ మార్గాలను అనుసరిస్తూ అక్రమ ఇసుక దందాను సాగిస్తున్నా రెవిన్యూ, పోలీసులు అధికారులు మాత్రం నిద్రవస్థలోనే ఉంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని కంపగూడెం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ప్లైయాష్ బ్రిక్స్ తయారీ కేంద్రాల వద్ద ఇసుకను అక్రమంగా నిల్వ చేసి ఇష్టానుసారంగా లారీలతో ఇసుకను రవాణా సాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. సామాన్యులు ఇంటి నిర్మాణం కోసం ట్రాక్టర్ ద్వారా ట్రక్ ఇసుకను తోలనియ్యని పోలీస్, రెవిన్యూ అధికారులు మాత్రం ఇటుకల తయారీ ముసుగులో పదుల సంఖ్యలో ఇసుకను రోడ్డు ప్రక్కన పోసి రవాణా చేస్తున్న పట్టించుకోకపోవడం గమనార్హం. ఇటుకల తయారీ ముసుగులో ఇసుక దందాకు పలువురు రెవిన్యూ, పోలీసు అధికారులు సహకరించడం మూలంగానే లారీల ద్వారా రవాణా సాగిస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో ప్లైయాష్ బ్రిక్స్ తయారీ కేంద్రాల ముసుగోలో ఇసుక దందాపై దృష్టి సారించి, చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** కొత్తగూడెంలోని స్థానిక శేషగిరి భవన్ నందు సోమవారం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటి యుసి రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సత్తనపల్లి విజలక్ష్మి మాట్లాడుతూ, జూలై నెల తొమ్మిదో తేదీన దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయడానికి కార్మిక సంఘాలు ఫెడరేషన్లు అసోసియేషన్లు రాష్ట్ర సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించాయన్నారు. జులై 9న సమ్మె విజయవంతానికి సాయి శక్తుల కృషిచేసి రాష్ట్రంలో లక్షలాది కార్మిక ఉద్యోగులను సమ్మెకు సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. దేశంలో 11 సంవత్సరాలుగా ప్రభుత్వం కొలువుదీరి కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. దేశంలో నెలకొన్న పరిస్థితులు యుద్ధ వాతావరణ నేపథ్యంలో జాతీయ సార్వత్రిక సమ్మెను జూలై 9న జరపడానికి కార్మిక సంఘాలు ఐక్య కార్యాచరణలు రూపొందించయ ని చెప్పారు. కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 1980 సంవత్సరంలో కార్మికులను రాష్ట్రవ్యాప్తంగా అసంఘటితపరిచి సంఘాన్ని ఏర్పాటు చేసి అనేక సమరశీల పోరాటాలు ఏఐటీసీ ఆధ్వర్యంలో నిర్వహించామని చెప్పారు. పుట్టిన ప్రతిదిగిట్టక మానదని జీవశాస్త్రన్ని ప్రచారం చేస్తూ సామాజికంగా లాభం ,న్యాయం చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి వాటి స్థానంలో దేశ విదేశీ కార్పొరేట్ సంస్థలను బరితెగించి ప్రోత్సహిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న అనేక సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని చెప్పారు. కొత్త లేబర్ కోడ్లను ఉపసంహరించుకొని పనీ ప్రదేశంలో సమానత్వం ,భద్రతను కల్పించాలని రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేసి పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరారు. 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. అంగన్వాడీ లకు కనీసవేతనం ఇయ్యాలని కోరారు. మోడీ ప్రభుత్వం పాసిస్ట్ ప్రభుత్వంగా మారి కార్మిక, రైతు ప్రజా ,వ్యతిరేక విధానాలను ఆలంపిస్తుందని ఆరోపించారు. కార్మిక, కార్మికుల హక్కులను చట్టబద్ధమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గెద్దాడ నగేష్, ప్రభావతి, పుష్ప, మంగ, పద్మ, ఫిదాబెగమ్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె బడికి పునరుజ్జీవం..!

**-15 ఏళ్ల క్రితం మూతపడ్డ పాఠశాల తిరిగి ప్రారంభం**
**-హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు**





**ప్రజాపక్షం/పినపాక:** మండల పరిధిలోని బొమ్మరాజు పల్లి గ్రామంలో విద్యార్థులు లేక 15 ఏళ్ల క్రితం మూతపడిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఈ విద్యా సంవత్సరం తిరిగి తెరుచుకున్నది. మంగళవారం ఎంఈఓ కొమరం నాగయ్య పునః ప్రారంభించారు. సుమారు 15 ఏళ్ల క్రితం విద్యార్థులు లేకపోవడంతో ఈ పాఠశాలను మూసివేసిన అధికారులు ఇక్కడ ఉన్న రెండు ఉపాధ్యాయ పోస్టులు వేరే చోటకి బదిలీ చేశారు. ఇటీవల కాలంలో గ్రామంలో ప్రాథమిక స్థాయి బడి ఈడు పిల్లల సంఖ్య పెరగడంతో గత రెండు మూడు ఏళ్లుగా గ్రామస్తులు తమ పాఠశాలను తిరిగి ప్రారంభించాలని పలు ప్రయత్నాలు చేశారు. ఇటీవల కొందరు మహిళలు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను కలిసి తమ సమస్యను విన్నవించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో గ్రామంలో పాఠశాలను తిరిగి ప్రారంభించినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో సునీల్ కుమార్ మాట్లాడుతూ మహిళల ప్రయత్నాన్ని అభినందించారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులతో సర్కారు బడుల్లో విద్యను అందించడమే కాక ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తోందన్నారు. అనవసరంగా డబ్బులు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపవద్దని సూచించారు. ఇంకా ఎవరైనా గ్రామం నుంచి ప్రైవేట్ కి వెళుతుంటే వారందరినీ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి శ్రమదానంతో పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. మూతపడ్డ పాఠశాల తిరిగి ప్రారంభం కావడంతో గ్రామంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు రామిరెడ్డి, నరసింహారావు, సతీష్, శ్రీకాంత్, వీరభద్రం, మాజీ సర్పంచ్ మహేష్, సిఆర్పి గిరిబాబు, సీసీఓ వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే..!





**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాల కారణంగా మండలంలోని ప్రధాన రహదారిపై, అదే విధంగా పలు గ్రామాలలో రోడ్లు చిత్తడి వానలతో బురద మయంగా మారాయి. మరీ ముఖ్యంగా అన్నపురెడ్డిపల్లి ప్రధాన రహదారి వెంట రోడ్డు విస్తరణ పనులు సజావుగా సాగకుండా మధ్యలో ఆగిపోవడంతో అటు వ్యాపారస్తులు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో నాలుగు గురుకుల పాఠశాల కళాశాలలు, రెండు వసతి గృహాలు, మూడు ప్రభుత్వ పాఠశాలు వీటిలో సుమారు 2500 మంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి వస్తూ ఈ మండలంలో విద్యను అభ్యసిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మండల కేంద్రానికి ప్రజల రాకపోకలతో రద్దీ పెరిగింది. ఇదిలా ఉండగా మండల ప్రధాన కేంద్రంలో సైడ్ డ్రైనేజీలు లేకపోవడం వలన వర్షపు నీరు వరద మొత్తం రోడ్డుపై ప్రవహించడం జరుగుతుంది. దీని వలన రోడ్డుపై బురద ఇసుక పేరు కొనిపోయి వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కూడా రోడ్డుపై వరద ప్రవహించడం వలన ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పంచాయతీలకు నిధుల కొరత ఉండటంతో కార్మికులు విధులకు రాకపోవడం వలన, గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడే ఉండి నేను ఇక్కడే ఉండి కుళ్ళిపోతానంటూ పారిశుద్ధ్యం పడకేసినట్టైయింది. ముసురుతున్న వర్షాలతో అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. తక్షణమే ఇటువంటి పరిస్థితులను ముందస్తుగా అంచనా వేసి ఉన్నతాధికారులు సమీక్షించి మండల ప్రధాన కేంద్రంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని, వెంటనే పారిశుద్ధ్యం పనులు చేయించి, బ్లీచింగ్ క్లోరినేషన్ వంటి ముందస్తు చర్యలను చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## దోసపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మనల్ని సృష్టించింది కంటికి కనపడని ఆ దేవుడైతే, మనకు ప్రాణం పోసేది మాత్రం కనపడే వైద్యులేనని వారినే ప్రతి ఒక్కరు దేవుళ్ళుగా భావిస్తారని ఎస్‌కేటి గ్రూప్స్ డైరెక్టర్ పిచ్చేశ్వర రావు అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో అశ్వాపురం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను, భారజల కర్మాగారంలో వైద్యులను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఉద్యోగికైనా, ఏ వ్యక్తికైనా వారు చేస్తున్న పనిలో ఒక రోజు సెలవు ఉంటుంది కానీ వైద్య వృత్తి నిర్వహించే వారికి ఎప్పటికీ కూడా సెలవు అనేది ఉండదని, నిరంతరం ప్రాణాలు పోయడానికి మాత్రమే వైద్యులు కృషి చేస్తారని వారిని అందరూ దేవుళ్ళుగా భావిస్తారని అన్నారు. మండలంలో ప్రజలకు వైద్యులు అందిస్తున్న వైద్యం పట్ల ఎంతో మందిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులకు వారు అందిస్తున్న వైద్య సేవలు ఎనలేనివని, అదే విధంగా భారజల కర్మగార ఆసుపత్రి నందు కూడా ఉద్యోగులకు వారు చేస్తున్న వైద్య సేవలు మరువలేనివి అని అన్నారు. అశ్వాపురం మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు ఈ సీజనల్ వ్యాధుల పట్ల సాధ్యమైనంత వరకు భారజల కర్మాగారం తరపున కూడా వైద్య సేవలు అందించాలని ఎస్‌కేటి గ్రూప్ డైరెక్టర్ పిచ్చేశ్వరరావును అడుగగా వారు సానుకూలంగా స్పందించి, మన మండలంలోని గిరిజన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు కూడా నిర్వహిస్తామని వారు అనడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం మండల ప్రభుత్వ ఆసుపత్రి, భారజల కర్మాగార ఆసుపత్రి నందు వైద్యం అందిస్తున్న వైద్యులను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు విజయకుమార్, మదన్మోహన్, సంకీర్తన, శివకుమార్, చంద్రికరెడ్డి, ప్రగతి, బిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షులు, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, ప్రముఖ న్యాయవాది గురుకృష్ణ, భారజల ఉద్యోగులు వెంకటేశ్వర్లు, కొర్లకుంట రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు..!





**ప్రజాపక్షం/కరకగూడెం:** మెరుగైన వైద్యం కోసం సాయం ఉండటానికే సరైన గూడు లేదాయే.. అందులోనూ రెక్కాడితే డొక్కాడని కుటుంబం.. మరి ముఖ్యంగా నిరుపేద దళిత కుటుంబం.. ఆరోగ్యాలు అంతంత మాత్రమే.. తండ్రి రోజువారి కూలీ పనులకు వెళ్లే పరిస్థితి.. కొడుకేమో గడ్డి మందు తాగి హైదరాబాద్ ప్రైవేట్ హాస్పటల్లో ఉన్నారు. చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం చేతిలో చిల్లి గవ్వలేక దేవుడా నీవే దిక్కు అంటూ కన్నీళ్ళతో ప్రార్థిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... భద్రాది కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని పరిధిలో గల చొప్పాల గ్రామం, నిరుపేద దళిత కుటుంబానికి చెందిన జాడి నవీన్ వరలక్ష్మి దంపతుల కుమారుడు వరుణ్ తేజ (5) పురుగుల మందు తాగి హైదరాబాద్ నీలోఫర్ హాస్పిటల్ లో ఉన్నారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం పొందాలంటే డబ్బులు లేక నిస్సాయ స్థితిలో సాయం కోసం ఎదురుచూస్తున్నారు. అతి నిరుపేద దళిత కుటుంబానికి అండగా నిలవాల్సిన సామాజిక బాధ్యతపై, మెరుగైన వైద్య సాయం కోసం ఆపత్కాలంలో ఆపన్న హస్తం అందించాల్సిన వైనంపై సామాజిక బాధ్యతగా.. మానవీయ కోణంలో కుటుంబ సభ్యులు సాయం చేయాలని కోరుకుంటున్నారు. ఇలాంటి నిరుపేద కుటుంబానికి మనందరం అండగా ఉండాలని మంచి మనసు ఉన్న వారంతా తమకు చేతనైన 10 2050100 రూపాయలు ఇష్టం వచ్చినంత సహాయాన్ని జాడి నవీన్ ఫోన్ పే చేతనైన చిరు సాయం అందించాలని నిరుపేద దళిత కుటుంబం జాడి నవీన్ వరలక్ష్మి ఈ సందర్భంగా కన్నీళ్లతో వేడుకుంటున్నారు. కరకగూడెం మండలంలోని చొప్పాలా గ్రామపంచాయతీ పరిధిలో గల దళిత కాలనీ గ్రామానికి చెందిన జాడి నవీన్ వరలక్ష్మి కుమారుడు తంసప్ అనుకోని గడ్డి మందు తాగాడు. హైదరాబాద్ నిలోఫర్ హాస్పిటల్ వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడు. సుమారు 2 రోజుల సమస్యలతో భద్రాచలం ప్రైవేట్ హాస్పిటల్ నుంచి హైదరాబాద్ కి మెరుగైన వైద్యం కోసం వెళ్లారు. మెరుగైన వైద్యం కావాలంటే డబ్బులు ఉంటేనే వైద్యం చేస్తారని తెగించి చెప్పిన వైద్యులు.. సహాయం కోసం తల్లిదండ్రులు ఎదురుచూపులు ఇలాంటి మంచి మనసు ఉన్న వారంతా తమకు చేతనైన సహాయాన్ని జాడి నవీన్ ఫోన్ పే అండ్ గూగుల్ పే నెంబర్ 7032943748 కు చేతనైన చిరు సాయం అందించాలని నిరుపేద దళిత కుటుంబం జాడి నవీన్ వరలక్ష్మి ఈ సందర్భంగా కన్నీళ్లతో వేడుకుంటున్నారు.

## ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** అఖిల భారత విద్యార్థి సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం నాడు. విద్యార్థులతో కలిసి కరపత్రాలు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా ఆవిష్కరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ, దేశ స్వతంత్రం కోసం అనంతరం విద్యారంగ సమస్యల కోసం నూతన శాస్త్రీయ విద్య విధానం కోసం, చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో అలుపెరుగని పోరాటాలు చేస్తూ వచ్చిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని, 1936 నుండి దేశ స్వతంత్రం కోసం చురుకైన పాత్ర వహించి స్వతంత్రం అనంతరం ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కలిగినటువంటి చదువును కల్పించాలని ఉద్యమాలు నిర్మించిన సంఘం ఏఐఎస్ఎఫ్ సంఘం అని వారు అన్నారు. మూడవ తేది న పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్ నందు నిర్వహించుకుంటున్న అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అన్ని మండలాల నుండి విద్యార్థులు స్వచ్ఛందంగా తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అజిత్, కొత్తగూడం పట్టణ కార్యదర్శి రణధీర్, కమల్, శివ, విజయ్ కాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇల్లందు డిఎస్‌పి ఎన్ చంద్రబాను అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌పి రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఓఎస్డి నరేందర్ సూచనలతో ఇల్లందు డిఎస్‌పి ఎన్ చంద్రబాను, సిఐ టి సురేష్ ఆధ్వర్యంలో ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదుల, కిచ్చనపల్లి గ్రామాలలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్‌పి చంద్రబాను అక్కడి ప్రజలతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు. అలాగే తెలియని వ్యక్తులు తమ తమ గ్రామాలలోకి ప్రవేశిస్తే వారికి ఆశ్రయం కల్పించొద్దని తెలిపారు. ఇటీవల వరుస ఎదురు కాల్పులు, అరెస్టుల వలన అసాంఘీక శక్తులు తమ రక్షణ కోసం చత్తీష్‌ఘడ్ ప్రాంతానికి దగ్గరగా ఉన్న తెలంగాణలోని సరిహద్దు గ్రామాల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తులు, మావోయిస్టు సానుభూతి పరులు మీ గ్రామానికి మీ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, అట్టి సమాచారం తెలిపిన వారికి తగిన నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అసాంఘిక వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని వారికి దూరంగా ఉండాలని తెలిపారు. యువత మంచిగా చదువుకొని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించాలని, క్రీడల్లో రాణించాలని తెలిపారు. వర్షాకాలంలో కరెంటు సమస్యలు ఏర్పడి పిల్లల చదువులకు ఇబ్బంది కలుగుతుందని ఉద్దేశంతో ఈదుల్ల గ్రామంలో 10 కుటుంబాలకు కిచ్చనపల్లి గ్రామంలో 43 కుటుంబాలకి సోలార్ విద్యుత్ దీపాలని అందజేశారు. ఈకార్యక్రమంలో టేకులపల్లి సిఐ టి సురేష్, ఆళ్లపల్లి ఎస్ఐ ఎం సోమేశ్వర్, టిజిఎస్‌పి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## జూలై 9 దేశ వ్యాప్త సమ్మెలో గ్రామ పంచాయితీ కార్మికులు



**ప్రజాపక్షం/కారేపల్లి:** కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్స్, అసోసియేషన్‌ల జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలు మేరకు ఈనెల 9వ తేదీ దేశ వ్యాప్త సమ్మెలో గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొంటున్నారని సమ్మె నోటీసులను సింగరేణి మండల ఎంపీవోకి పంచాయితీ కార్మికులు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందన్నారు. చట్ట వ్యతిరేకమైన 4లేబర్ కోడ్‌ల అమలును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని, కనీస వేతనం రూ 26వేలు అమలు చేయాలన్నారు. ఈ సమ్మెలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయితీ కార్మికులందరూ పాల్గొంటాకని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎస్‌కే హుస్సేన్, ఎస్ నాగేశ్వరరావు, వజ్జా భాస్కర్, వి అశోక్‌కుమార్, వి రాజు, ఏ శ్రీను, వి వెంకటేష్, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# మేం ఉద్యోగాలు చేయలేం..!

**బదిలీలు చేయించుకునేందుకు చూస్తున్న కొందరు అధికారులు**



ప్రజాపక్షం/ఖమ్మం : వైరా నియోజకవర్గంలో ఓ విచిత్ర పరిస్థితి నెలకొంది. ఆయా మండలాల్లో పలువురు అధికారులు మేము ఉద్యోగాలు చేయలేమంటూ ఆందోళన చెందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. వైరాతో సహ పలు మండలాల్లో వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు డిప్యూటేషన్‌పై బయట మండలాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అసలు ఆ అధికారులు ఆ మండలాల నుంచి ఎందుకు వెళ్లాలనుకుంటున్నారు. వారికి జరుగుతున్న ఇబ్బందేమిటి. వారిని ఇబ్బంది పెడుతుంది ఎవరు? ఎందుకు మేము ఇక్కడ చేయలేము అని అంటున్నారు. దానికి కారణం ఏమిటో కూడా తెలియాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ పలువురు ప్రభుత్వ అధికారులు డిప్టేషన్‌పై ఇతర నియోజకవర్గాలకు వెళ్లడానికి చేస్తున్న ప్రయత్నాలు వెనక ఏదో బలమైన కారణమే ఉండి ఉంటదనేది ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాలంలో వైరా నుంచి కూడా కొంతమంది అధికారులు డిప్యూటేషన్‌పై బయటికి వెళ్లిపోయిన సందర్భాలు ఉన్నాయి. మరికొందరు ట్రై చేస్తున్నారు అనే వాదన కూడా వినిపిస్తుంది. ఇలా చెప్పుకుంటూ పోతే వైరా, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు మండలాల్లో అధికారులు ఎందుకు ఇతర నియోజకవర్గాలకు పోవాలని చూస్తున్నారు. అసలు వారిలో ఎందుకు ఆ అభిప్రాయం వస్తుంది. దీనిపై ఉన్నతస్థాయి అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వచ్చే పరిస్థితి కనిపిస్తుందని పలువురు అధికారులు మధ్య చర్చ జరుగుతున్నట్లు సమాచారం.

# నా కుమారుడి పిల్లల పేర్లపై ఆర్‌అండ్‌ఆర్ చెక్కును అందించండి

**-నా కోడలు వివాహేతర సంబంధం పెట్టుకుని చిన్నారులను పట్టించుకోవటం లేదు**
**-డిప్యూటి తహశీల్దార్‌కు వినతి పత్రం అందించిన నాయనమ్మ షేక్ బియ్యమ్మ**



ప్రజాపక్షం/సత్తుపల్లి: సీతారామ ప్రాజెక్టులో భూమి కోల్పోయిన నిర్వాసితులకు మంజూరైన ఆర్ అండర్ ప్యాకేజీ చెక్కును నా కుమారుడి పిల్లల పేర్లపై అందించి వారికి న్యాయం చేయాలని నాయనమ్మ షేక్ బియ్యమ్మ మంగళవారం డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసింది. వివరాల్లో కెళితే... మండల పరిధిలోని యాతాలకుంట గ్రామానికి చెందిన షేక్ రెహమాన్ కొద్ది కాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడని, అతనికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారని, భర్త మరణానంతరం భార్య షేక్ మున్నీషా ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందని, ఇదేమిటని ప్రశ్నించటంతో తనను వేదించేదని, మనుమడు, మనుమరాలి కోసం కోడలు పెట్టే వేదింపులు తట్టుకుని ఉన్నానని, అయినా చివరకు తనను ఇంటి నుండి బయటకు పంపి, వివాహేతర సంబంధం కొనసాగిస్తూ తన కొడకు దాచుకున్న పైసలు మొత్తం కాజేసిందని, కొడుకు మృతితో వచ్చిన ఉద్యోగాన్ని సైతం పోగొట్టుకుందని, గ్రామంలోని నాయకుల సాయంతో తిరిగి ఉద్యోగం వచ్చినా ఆమె తీరు మారలేదని, ఉంచుకున్న వ్యక్తి కోసం బండి కొనిపెట్టిందని, డబ్బులు మొత్తం అతని కోసం ఖర్చు చేస్తూ మనమడు, మనుమరాలిని సరిగ్గా చూసుకోవటం లేదని అత్త బియమ్మ తెలిపారు. మా ఆయన సంపాదించిన భూమిలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో పోయిందని, అందుకు వచ్చిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి రూ. 15 లక్షలు చెక్కు వచ్చిందని, ఆ చెక్కును నా మనవడు, మనుమరాలి పేరుపై వచ్చేలా చేసి, ఫిక్స్ డిపాజిట్ చేసేలా అధికారులు చూడాలన్నారు. మా యందు దయ ఉంచి సీతారామ ప్రాజెక్టులో వచ్చిన నష్టపరిహారాన్ని నా మనవడు మనవరాలు ఇద్దరి పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి వాళ్లకి 18 సంవత్సరాలు వచ్చే వరకు, తీయకుండా మీరే చర్యలు తీసుకుని, నా కుమారుడు పిల్లలకు న్యాయం చేయాలని బియ్యమ్మ అధికారులను వేడుకుంది. గ్రామంలోని నాయకులంతా ముక్తకంఠంతో బియ్యమ్మ పక్షాన నిలబడి చిన్నారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అధికారులు చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి చెక్కును చిన్నారుల పేరుపై అందజేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటాలు బహూకరణ



ప్రజాపక్షం/సత్తుపల్లి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం లోని బీసీ ఉద్యోగస్తులకు వారి కార్యాలయలకు వెళ్లి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటాలను మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణరవు శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ సంఘ సంస్కర్త, తత్వవేత్త, సామాజిక ఉద్యమకర్త అని ఆయన 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతిరావు పూలే స్త్రీ విద్య, అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థ కు వ్యతిరేక ఉద్యమాలకు ఆయన కృషి ఎనలేనిది అని ఆయన అన్నారు. స్త్రీ విద్య వల్ల ఆనాటి సమాజంలో అణగారిన వర్గాల విద్యకు ఎంతో దోహదపడ్డాయన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా బాలికల కోసం పాఠశాలలు స్థాపించటమే కాకుండా సత్యశోధక సమాజాన్ని స్థాపించి కుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వం కోసం పోరాడారని గులాం గిరి అనే పుస్తకాన్ని రాసి ఆనాడు ఎంతో మందిని చైతన్యపరిచి మొత్తం మీద జ్యోతిరావు పూలే సమాజంలో మార్పు తీసుకురావటానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన కృషి ఫలితంగానే నేటి సమాజంలో ఎన్నో సామాజిక మార్పులు చోటు చేసుకున్నాయి అని శ్రీనివాస్ మహనీయుడి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, ఎన్.ఎస్.యూ.ఐ నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి టోపీ శ్రీను, రసూల్, డి.ఎన్.వి చారి, సాయి శ్రీను, వెంకటాచారి, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు పంపిణీ చేశారు. మంగళవారం మండల పరిధిలోని మూలగూడెం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద 20 మంది లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను ముఖ్య అతిథిగా పాల్గొని ఏఎంసి చైర్మన్ యరగర్ల హన్మంతరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు 20 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి



ప్రజాపక్షం/ బోనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ పేర్కొన్నారు. మంగళవారం జానకిపురం జెడ్పిఎస్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేసి ఉత్తీర్ణతాశాతం పెంచాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, పరిసరాలను పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఇఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ దామాల పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : జులై ఎనిమిది లోపు ఇంగ్లీష్ కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నందు 2025 26 విద్యా సంవత్సరానికి విద్యార్థినులకు ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు ఇంగ్లీష్ కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్‌గా పనిచేయుటకు ఆసక్తి గల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జులై ఎనిమిది సాయంత్రం ఐదు గంటల లోపు కార్యాలయ పని వేళల్లో ఉప సంచాలకులు గిరిజన సంక్షేమ కార్యాలయం నూతన కలెక్టరేట్ ఖమ్మం నందు సమర్పించాలన్నారు. గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యతనివ్వబడుతుందని కాంట్రాక్ట్, రెసిడెన్షియల్ టీచర్ నియామకం ట్రైబల్ వెల్ఫేర్ కమిషన్ జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తెలిపారు.

# సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం/ అశ్వారావుపేట : అశ్వారావుపేట పట్టణంలో నూతనంగా నిర్మించనున్న మూడు సిసి రోడ్లకు అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి రమేష్‌లు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయటం జరిగిందని తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రం కానూరి మోహన్‌రావు, అల్లాడి వెంకటరామారావు, రహమత్, ముత్తూజ, వేముల భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను పంపిణీ చేశారు. మంగళవారం రఘునాథపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ తాతా రఘురాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఈ పథకం క్రింద ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనురాధ, మాజీ సర్పంచ్‌లు గుడిపూడి శారద రామారావు, రెంట్యాల ప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోయన వెంకట నర్సయ్య, నంద్య, అల్లిక రామ కృష్ణ, మందా బుచ్చిబాబు, జాలాది శ్రీనివాసరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కట్టా, మేదరమెట్లకు సన్మానం



ప్రజాపక్షం/వైరా: వైరా కమ్మజన సేవా సమితి నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, మేదరమెట్ల శ్రీనివాసరావులను వైరా మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మద్దెల రవి ఆధ్వర్యంలో వైరాలో వారి స్వగృహాల్లో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటేందుకు ఇరువురు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు, వైరా మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, నాయకులు మాదినేని దుర్గాప్రసాద్, అప్పం సురేష్, ఏదునూరి శ్రీను, తోటకూర వీరబాబు యాదవ్, కారుకొండ బోస్, కామినేని శ్రీనివాసరావు, వాసిరెడ్డి రవి, రుచూరి రామారావు, దొంతెబోయిన వెంకటేశ్వరరావు, నాయిబ్రాహ్మణ నాయకులు శ్రీనివాసరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత లేదు.. రైతులు ఆందోళన చెందవద్దు

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య



**ప్రజాపక్షం/పెనుబల్లి:** జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసిరి పుల్లయ్య తెలిపారు. సోమవారం పెనుబల్లిలోని రైతు వేదిక వద్ద జరిగిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. రైతులు యూరియా నిల్వలు లేవని ఆందోళన చెందుతున్నారని అది తప్పుడు సమాచారం అని ఆయన రైతులకు వివరించారు. జిల్లాలో ఇప్పటికే తొమ్మిది వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని ఆయన తెలిపారు. రైతులు అవసరమైనంత వరకే యూరియా వినియోగించాలని సీజన్ మొత్తానికి సరిపడే యూరియాను నిలువ చేసుకోవాల్సిన అవసరం లేదని రైతులకు ఎప్పుడు అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. జిల్లావ్యాప్తంగా డిఏపి 3600 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 13 వేల మెట్రిక్ టన్నులు పోటాష్ వేయి టన్నులు నిల్వలు ఉన్నాయని ఆయన రైతులకు వివరించారు. రైతులు యూరియాని ఎక్కువగా వినియోగించేందుకు ఆశపడుతున్నారని కానీ కాంప్లెక్స్ ఎరువుల్లో సైతం యూరియా శాతం ఉంటుందని ఇది రైతులు గమనించాలని అన్నారు. కాంప్లెక్స్ లో ఉన్న యూరియా, అదనంగా ప్రత్యేకంగా యూరియాని సైతం వినియోగించడం వలన భూసారం దెబ్బతింటుందని ఆయన వివరించారు. రైతులు ఇది అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి, ఏవో ప్రసాదరాజు వ్యవసాయ సహాయ అధికారులు నరేష్, నాగరాజు, లక్ష్మీ భవాని, షర్మిద పాల్గొన్నారు. రైతులు చీకటి రామారావు, చీకటి నరసింహారావు, గోగినేని రమేష్, చిలకబత్తుల చెన్నారావు పాల్గొన్నారు.

# సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేక స్థానం

## -జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్‌రావు
## -లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్‌డే వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేకమైన స్థానం ఉందని జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్‌రావు తెలిపారు. వైరా లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షులు వై.బుచ్చిరామారావు ఆధ్వర్యంలో డాక్టర్స్‌డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లగడపాటి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ సమాజంలో డాక్టర్ వృత్తి ప్రజలకు దైవంతో సమానమని చెప్పారు. సమాజంలో వైద్య వృత్తికి ఉన్న ప్రాధాన్యత ఇతర వృత్తులకు లేదని, వైద్య నారాయణ హరి అన్నట్లుగా వైద్యులు రోగుల పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. సామాజిక దృక్పథంతో వైద్యులు రోగులకు సేవలందించాలని కోరారు. వైరాకి చెందిన ప్రముఖ వైద్యులు మురళీకృష్ణ హాస్పిటల్ చైర్మన్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పిఎంజెఎఫ్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతులను సీనియర్ వైద్యులు డాక్టర్ తుమ్మా శ్రీనివాసరెడ్డి, కవిత దంపతులను సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి డాక్టర్ నీలా సతీష్‌కుమార్, ఆశాజ్యోతి దంపతులను, డాక్టర్ పెంట్యాల భాస్కర్‌రావు డాక్టర్ మోహన్‌రావు, శారద నర్సింగ్ హోమ్ చైర్మన్ డాక్టర్ దారెల్లి కోటయ్య, డెంటిస్ట్ డాక్టర్ దారెల్లి హరిత లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఆప్తాలమిస్ట్ వుంద్రు శ్యామ్‌బాబు, డాక్టర్ రవిచంద్రలను లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం, గాట్ టీం లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, జిల్లా ఉమెన్స్ సెలబ్రేషన్స్ కోఆర్డినేటర్ వుంద్రు వరలక్ష్మి, లైసెన్ విత్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ నూకల శ్రీనివాసరావు, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ టు ఏపూరి రాజారావు, క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ, గాట్ మెంబర్‌షిప్ కోఆర్డినేటర్ కొల్లా రాంబాబు, లయన్స్ సభ్యులు, నల్లమోతు లక్ష్మీనారాయణ, కట్ల సురేష్, అబ్బూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో ముఖ ఆధారిత గుర్తింపుతో పోషకాహారం



**ప్రజాపక్షం/కల్లూరు:** అంగన్‌వాడీల్లో ఒక ఆధారిత పోషకాహారం అందించేందుకు గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పోషకాహారాన్ని పకడ్బందీగాఅందించేందుకు పక్కదారి పట్టకుండా ఉండాలని ప్రతి రోజు సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తూ ఆన్లైన్లో పొందుపరుస్తున్నామని సిడిపిఓ నిర్మల జ్యోతి తెలిపారు. కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల ఏ సి డి పి ఓ లతో సూపర్వైజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి పోచకాహారాన్ని పూర్తిస్థాయిలో అందించాలని ఆదేశించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతులు కల్పనపై పూర్వ విద్య అభ్యసిస్తున్న విధానం పై హాజరు శాతం పెంచాలని లోప పోషణ పిల్లలను గుర్తించి పోషకాహారాన్ని అందించాలని 7 నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు విద్యను అందించడం పోషకారాన్ని పూర్తిస్థాయిలో అందించడం లాంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధను వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ రత్తమ్మ, నవ్య శ్రీ, పర్యవేక్షకులు భవాని, సుజాతలు తదితర పర్యవేక్షకులు పాల్గొన్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఎనిమిది మంది టీచర్లపై చర్యలకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/పెనుబల్లి:** మద్యానికి బానిసై మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన బొల్లిపోగు శివ (33) మద్యానికి బానిసై సోమవారం ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఖమ్మంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. డ్రైవర్ గా పని చేస్తున్న మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు సోదరి వెంకట రమణ ఫిర్యాదు మేరకు వియం బంజర్ ఎస్ ఐ కే వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, సుబ్లేడు గ్రామాల్లో నిరుపేదలకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను మంగళవారం చేగువేరా భూపతి ఫౌండేషన్ చైర్మన్ జి.చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో ఇంకా ఎంతోమంది ఆకలితో అలమటించే నిరుపేదలు ఉన్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలక ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆకలితో అలమటించే నిరుపేదలకు కొంత చేయూతనందించేందుకు చేగువేరా భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఇప్పటి వరకు 695మందికి పైగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చావా వెంకటేశ్వర్లు, హైస్కూల్ హెచ్‌ఎం జ్యోతి, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి, సిబిఎఫ్ సభ్యులు ఘంటా భీమయ్య, సింగర్‌కొమ్ము రమేష్, అజిత, గోపోజు సుధాకర్, జి.రాధిక, హరితశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని తహసీల్దార్‌గా కరుణాకర్ రెడ్డి



**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని నూతన తహసీల్దార్‌గా టి కరుణాకర్‌రెడ్డి మంగళవారం భాధ్యతలు చేపట్టారు.ఆయన ఇప్పటి వరకు బోనకల్ ఉపతహసీల్దార్‌గా పనిచేశారు. ఆయన్ను బదిలీపై చింతకాని నయాబ్ తహసీల్దార్‌గా నియమించి తహసీల్దార్‌గా పూర్తి అదనపు భాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. చింతకాని తహసీల్దార్‌గా పనిచేసిన అనంతరాజు సోమవారం పదవీవిరమణ చేశారు. చింతకాని నయాబ్ తహసీల్దార్ వీరభద్రనాయక్ ఖమ్మం కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌ను పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, మాజీ సర్పంచ్‌లు కాంద్ర పిచ్చయ్య, నాయకులు ఆలస్యం బసవయ్య, అంబటి శాంతయ్య, నెల్లూరి కోటేశ్వరరావు, ఎల్లంపల్లి సతీష్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల రవాణా ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం కమీషనర్ చింతా వేణు 100 మంది మున్సిపాల్ పారిశుద్ధ్య కార్మికులకు , సిబ్బందికి వాటర్ వర్క్స్, ఎలక్ట్రిషన్ సిబ్బందికి రెయిన్ కోట్స్, ఆప్రాన్ అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్కుని ఎలాంటి సమస్యలను ఎదుర్కొనేందుకు రెయిన్ కోట్స్ వర్షాకాలంలో చలి కాలంలో సిబ్బందికి రక్షణగా ఉంటుందని, ప్రభుత్వం అందించడం జరిగిందని ఆయన అన్నారు. మెయిన్ రోడ్స్‌ని శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు రేడియం స్టిక్కర్ ఉన్న ఆప్రాన్ ధరించి విధులు నిర్వర్తించాలని లేకపోతే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ వెంకట్రామారావు, నంద్రు నాగరాజు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు



**ప్రజాపక్షం/వైరా:** రోడ్లపై నడిపే ప్రతి వాహనానినికి నెంబర్ ప్లేట్ తప్పనిసరి ఉండాని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైరా ఎస్సై పి.రామారావు అన్నారు. మంగళవారం ఎస్సై రామారావు మాట్లాడుతూ టూవీలర్, ఫోర్ వీలర్ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా సరైన ధృవపత్రాలు లేకుండా కొంతమంది నడుపుతున్నారని అలా నడపడం చట్టరీత్యా నేరం అన్నారు. నెంబర్ ప్లేట్లు తీసేసి అనేక రకాల ఆగత్యాలకు దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు.ప్రతిఒక్కరూ వాహనం నడిపే ముందు తగు జాగ్రత్తలు తీసుకొని రోడ్లపైన ప్రయాణాలు చేయానలి ప్రతిఒక్క వాహనదారునికి విజ్ఞప్తి చేస్తున్నామని వైరా ఎస్సై పి.రామారావు అన్నారు.

# భీమవరం పంచాయతీని సందర్శించిన జిల్లా అధికారులు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని భీమవరం పంచాయతీని మంగళవారం డిప్యూటి సిఇఓ నాగపద్మజ, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలతలు సందర్శించారు. ఈ సందర్భంగా భీమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం పల్లె ప్రకృతివనం, ఊరి బయటకు తరలింపుపై గ్రామస్తులతో చర్చించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం సందర్శించి సిబ్బందితో పలు సమస్యలపై చర్చించారు. భీమవరం హరిజనవాడ పేరును విద్యానగర్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం గెజిటెడ్ జారీ చేసిందని ఎంపిడిఓ సురేందర్ తెలిపారు. ఇకపై గ్రామానికి సంబంధించి జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు విద్యానగర్ పేరుతో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ శ్రీలక్ష్మి, మధిర మండల ప్రజాపరిషత్ కార్యాలయ సూపరిండెంట్ శ్రీదేవి, ఎపిఓ నాగరాజు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో సన్మానం




**ప్రజాపక్షం/వైరా:** వైద్యో నారాయణ హరి నానుడికి నిదర్శనంగా కనిపించే దేవుళ్లే మనకి వైద్యులని వైరా ప్రభుత్వ ఆసుపత్రి నందు వైద్యులకు వాసవి క్లబ్ వైభవం వైరా వారి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సభ్యులు మాట్లాడారు. వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రి నందు కేక్ కటింవ చేసిన అనంతరం వైద్యులు డాక్టర్ బి.వెంకటేశ్వరరావు, డాక్టర్ బాబు, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ విజయ్‌కృష్ణ, వైరాలోని ఆర్యవైశ్య వైద్యులను డాక్టర్ నీల సతీష్, డాక్టర్ ఆశా జ్యోతి, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తిను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు, పెనుగొండ ఉపేంద్రరావు, గ్రంధి ప్రవీణ్, వాసవి లయన్స్ అనుమోలు భాస్కర్‌రావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి నాగి, తాడికొండ రాము, బండారు కృష్ణారావు, కొణతం రాజారావు, ఆసుపత్రి సిబ్బంది సూపర్‌వైజర్ అనంతరాములు, ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్‌డే సెలబ్రేషన్స్




**ప్రజాపక్షం/వైరా:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాలా పుల్లారావు ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్స్‌డే సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, వైరా మురళీకృష్ణ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ కాపా చంద్రకళ, లయన్స్ కంటి హాస్పిటల్ డాక్టర్ రవిచంద్ర, డెంటల్ డాక్టర్ లగడపాటి శ్రీచరితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్‌రావు, విజన్ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, డిసి వుంద్రు వరలక్ష్మి , డిసి తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, లాలు పాల్గొన్నారు.

# ప్రగళ్లపల్లి ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలి




**-పోడు రైతులకు పట్టాలివ్వాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/ దుమ్ముగూడెం :** ప్రగళ్లపల్లి వద్ద ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి దుమ్ముగూడెం మండలాన్ని సస్యశ్యామలం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గంగోలు వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సిపిఐ 20వ మండల మహాసభలో ముఖ్య అతిథిగా ఎస్‌కె సాబీర్ పాషా పాల్గొన్నారు. మహాసభల సందర్భంగా పార్టీ జెండాను మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం కిలిమి ఎల్లారెడ్డి, పాయం యర్రయ్య అధ్యక్షతన జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ దుమ్ముగూడెం వద్ద నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ ప్రాజెక్టుతో ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని సారవంతమైన నేలను కోల్పోతున్నారన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి సైతం ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రగళ్లపల్లి వద్ద ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీటిని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాజెక్టు పేరుతో ఇక్కడ భూములు కోల్పోయితే మరోచోట రైతులు లాభపడుతున్నారని తెలిపారు. ప్రగళ్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా మాత్రమే ఈ ప్రాంత రైతాంగానికి సరైన న్యాయం జరుగుతుందన్నారు. వందలాది బీడు భూములు ఈ పథకం ద్వారా సాగులోకి వస్తాయన్నారు. భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలన్నారు. పోడు సాగుదారులకు సిపిఐ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. పలువురు పోడుదారులకు ఇంకా పట్టాలు ఇవ్వలేదని ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. కనీస వసతులైన విద్య, వైద్యం, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాల కల్పనకు సిపిఐ చేసిన పోరాట ఫలితంగానే ఈ ప్రాంతంలో వసతులు సమకూరాయన్నారు. పేదల పక్షాన నిరంతరం పోరాడేది సిపిఐ మాత్రమేనని తెలిపారు. ప్రజల నుంచి సిపిఐని ఎవరు విడదీయలేరన్నారు. స్వామినాథన్ సిఫారసు మేరకు మద్దతు ధర ప్రకటించాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్లోజు అయోధ్య మాట్లాడుతూ పోడు సాగుదారులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న రైతులను పోడు పట్టాలను అందించాలన్నారు. రైతులకు అన్యాయం చేస్తే సిపిఐ పక్షాన పోరాడతామన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వరరావు, బోల్లోజు వేణు, మడకం ముత్తయ్య, కాక వెంకటేశ్వర్లు, పాయం రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు

**-తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**
**-అఖిలపక్ష సమావేశంలో నేతలు**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో అఖిల పక్ష కార్మిక , రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల అఖిల పక్ష సమావేశం తోట రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వాటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. దేశ సంపదను కార్పొరేట్, అదానీ, అంబానీ లాంటి సంపన్నులకు కట్టబెడుతూ పేదలపై భారాలు మోపుతున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు బడ్జెట్‌లో ప్రతి యేటా నిధులను తగ్గిస్తూ వస్తుందని తెలిపారు. కేంద్ర విధానాల వల్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల తొమ్మిదిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులకు పింఛన్ ఇవ్వాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం ఈఎస్‌ఐ, పిఎఫ్, గ్రాట్యూటీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం తేవాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించాలని, 200 రోజుల పనిదినాలు రోజుకు రూ. 600 వేతనం ఇవ్వాలని కోరుతూ ఈనెల తొమ్మిదిన నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కొండపర్తి గోవిందరావు, శింగు నర్సింహారావు, పోటు కళావతి, గాదె లక్ష్మి నారాయణ, సీతామహాలక్ష్మి , కళ్యాణం వెంకటేశ్వర్లు, ఆవుల వెంకటేశ్వర్లు, కొత్తా సీతారాములు, మొక్కా శేఖర్ గౌడ్, ఎండివై పాషా, మరీదు నాగేశ్వరరావు, కె. శ్రీనివాస్, మోహన్‌రావు, పటేల్, నరాల నరేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాంక్ సేవలపై అవగాహన

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని భీమవరం, ఎర్రుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మామునూరుశాఖ మేనేజర్ మహమ్మద్‌గులాబ్ దస్తగిరి బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. జీరో బ్యాలెన్స్‌తో మా బ్యాక్ నందు అకౌంట్ తీసుకుని నెలకు రూ.100 నుంచి పొదుపు చేసుకోవచ్చునని, మినిమం లక్షరూపాయల వరకు ట్రాన్సాక్షన్ చేయవచ్చుని అన్నారు. అదేవిధంగా ప్రధాన మంత్రి ఇన్సూరెన్స్ స్కీమ్‌ను వివరించి, ఈ స్కీమ్‌ను పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జ్యోతి, కాంప్లెక్స్ సెక్రటరీ అనుమోలు కోటేశ్వరరావు, టిజిపి బ్యాంక్ క్యాషియర్ హర్షవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌ఎను సన్మానించిన సిపిఐ శ్రేణులు




**ప్రజాపక్షం/ దుమ్ముగూడెం :** డాక్టర్ తెల్లం వెంకట్రావును భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. మంగళవారం జరిగిన సిపిఐ 20వ మండల మహాసభకు విచ్చేసిన ఎంఎల్‌ఎ తెల్లం వెంట్రావును సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్లోజు అయోధ్య, మహిళా సంఘం నాయకురాలు మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు, మండల నాయకులు రావులపల్లి రవికుమార్, బోల్లోజు వేణు, తాడిపూడి రమేష్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కనీస మౌలిక సదుపాయాలు లేని మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో జన్మించిన ఎంఎల్‌ఎ డాక్టర్ వెంకట్రావు వైద్య వృత్తిని ఎంచుకుని ఏజెన్సీ ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్నారని తెలిపారు. భద్రాచలం నుంచి ఎంఎల్‌ఏగా గెలుపొంది ప్రజా సేవలో సైతం తన వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఎంఎల్‌ఎ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ పేదల పక్షాన ఎర్ర జెండాలు నిరంతరం పని చేస్తాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేక ఉద్యమాలు చేపట్టి ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కల్పించిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పార్టీ సానుభూతి పరులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌కిడ్జ్‌లో డాక్టర్స్ డే




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో జరిగిన జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా చిన్నారులు వైద్యుల వేషధారణతో పలు రకాల వైద్య సేవలను అందిస్తూ ఆకట్టుకున్నారు. వివిధ రకాల వైద్య పరీక్షల నమూనాలను చిన్నారులు పరీక్షించారు. థర్మామీటర్‌తో జ్వరం పరీక్షించడం, ముక్కు, చెవులు, నాడిని పరీక్షించి వైద్య సలహాలు అందించడం, ఆపరేషన్ థియేటర్‌లో వైద్యులు నిర్వహించే నమూనాలను ప్రదర్శించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వైద్యులు ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను కాపాడుతూ రక్షిస్తున్నారన్నారు. కరోనా సమయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వైద్యులు వేలాది మంది ప్రాణాలు కాపాడి ప్రాణదాతలయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో డాక్టర్స్ డే



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాబిశెట్టి ఆసుపత్రి వైద్యులు జాబిశెట్టి గౌతమ్, సాయిరాం ఆసుపత్రి వైద్యులు సునీల్ కుమార్ జంగాల తదితరులను త్రివేణి పాఠశాల యజమాన్యం, విద్యార్థులు కలిసి స్వీట్లు అందించి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వీరేంద్రచౌదరి మాట్లాడుతూ మనకు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వైద్యుని వద్దకు వెళ్తామని తెలిపారు. ప్రతి వృత్తికి ఒక సమయం ఉంటుంది కానీ వైద్యులకు మాత్రం సమయం ఉండదని 24 గంటలు ప్రజల ఆరోగ్యం కోసం సేవలు అందిస్తారని తెలిపారు. కరోనా సమయంలో వైద్యులు అందించిన సేవలు మరువ లేనివన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులు మన పాలిట దైవాలని వారిని గౌరవించాలన్నారు. విద్యార్థులు వివిధ డాక్టర్ల వేషధారణలతో వైద్య పరికరాల ప్రదర్శన నిర్వహించి వాటి యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్‌వో మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురంమున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెంలో గల రైతు వేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. దీనికి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.సరిత హాజరై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. ఉమానాగేష్, వ్యవసాయ విస్తరణాదికారులు వంశీ, ఆదర్శ్, నజ్మాకౌసర్, రైతు అనుముల రాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే సందర్బంగా మండల పరిదిలోని బి.గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రధాన వైద్యాధికారి డా. అవినాష్ ని ఏఐటీయూసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐ పార్టీ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, బిల్డింగ్ అండర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కంచి శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు ఆసుపత్రి కార్మికులు ఘన సన్మానం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులు నవ్య కాంత్, మౌనిక లను ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆసుపత్రి కార్మికులు మంగళవారం శాలువాలు, బొకేలతో కేక్ కట్ చేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ వైద్యులు ప్రత్యక్ష దైవాలు అని ప్రాణాపాయంతో వచ్చిన వారికి పునర్జన్మను ఇస్తున్నారని వారు కనపడే దేవుళ్ళని సాంకేతిక పరిజ్ఞానంతో వైద్యాన్ని అందిస్తూ ప్రజలకు అండగా ఉంటున్నారని వారు పేర్కొన్నారు. సమాజంలో అనేక వ్యాధుల పట్ల అవగాహనలు వైద్యం చేస్తూ ప్రజల కు అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు దామాల దయాకర్ రావు, ఏఐటీయూసీ నాయకులు వంశీ, నాగమణి, నిర్మల లక్ష్మి ప్రసన్న, ప్రమోదు, కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దమ్ము చక్రాలతో రోడ్డెక్కితే క్రిమినల్ కేసులు

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఖరీఫ్ పనులు ప్రారంభమైనందున వరి పొలాలలో దమ్ము చేస్తున్న రైతులు బిటి రోడ్డుపై దమ్ము చక్రాలతో తిరిగితే క్రిమినల్ కేసులు పెడతామని ట్రాక్టర్ యజమానులను, డ్రైవర్లను ఎస్సై హరిత హెచ్చరించారు. మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి, లింగాల, చెన్నూరు, వాచ్యనాయక్ తండ, రఘునాథ్ బంజర్,చంద్రు పట్ల, బత్తులపల్లి, పేరువంచ , ముచ్చవరం, పాయపూర్ తదితర గ్రామాలలో ఖరీఫ్ సీజన్ వరి నాట్లు ప్రారంభమైనందున ట్రాక్టర్ దమ్ము చక్రాలతో రోడ్డుపై తిరిగి బీటీ రోడ్లు ధ్వంసం చేస్తున్నందున నిఘా పెట్టామని దొరికితే ఎలాంటి వారినైనా వదిలేయలేదు అని రోడ్లను ధ్వంసం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఇప్పటికే చెరువులు వ్యవసాయ బోరులు, నేలబావులు ఆయకట్టు పరిధిలో వరినాట్లు ప్రారంభమైనందున రైతులు డ్రైవర్లు రోడ్లు పాడు చేయకుండా సహకరించాలని ఎస్ఐ హరిత కోరారు.